జగమే మారినది మధురముగా ఈ వేళ |2|

కలలూ కోరికలూ తీరినవి మనసారా

జగమే మారినది మధురముగా ఈ వేళా..

మనసాడెనే మయూరమై పావురములు పాడే ఎల పావురములు పాడె

ఇదె చేరెను గోరువంక రామచిలుక చెంత అవి అందాల జంట

నేనరూ కూరిమి ఈనాడే పండెను |2|

జీవితమంతా చిత్రమైన పులకింతా

జగమే మారినది మధురముగా ఈ వేళా...

విరజాజులా సువాసన స్వాగతము పలుక

సుస్వాగతములు పలుకా ఆ ..ఆ...ఆ... |2|

తిరుగాడునూ తేనెటీగా తీయదనము కోరి అనురాగాల తేలి

కమ్మని భావమే కన్నీరై చిందెను |2|

ప్రియమగు చెలిమి సాటిలేని కలిమీ

జగమే మారినది మధురముగా ఈ వేళ

కలలూ కోరికలూ తీరినవి మనసారా

జగమే మారినది మధురముగా ఈ వేళా..

www.telugulyrics.org